# మేఘునా! ఓ మేఘునా!

బూర్గుల శ్రీనాధశర్మ



కళ్ళు మూస్తే అందమంతా నాకు అందకుండా పారిపోతుందేమో? అన్నట్లు చిన్న చిన్న కళ్ళను మరింత పెద్దవి చేసి అజంతా శిల్ప సౌందర్యం కన్నా మిన్నగా, అద్భుతమైన పాలరాతి శిల్పంలాంటి, నున్నగా తెల్లటి తెలుపులో మెరిసిపోతున్న ఆమె నగ్న దేహాన్ని అణువణువూ తడుముతూ చూస్తుంటే నాకు గర్వంగానూ, ఆనందంగానూ వుంది.

ఆ సజీవ శిల్పం పేరు హిమబిందు. నన్ను కోరి, నాతో మొదటిసారి సుఖాన్ని పంచుకుంటున్న మధుర క్షణాలవి.

"ఏముంది. ఈ పెదవులో? అంతగా ముద్దు పెట్టుకోవడానికి?"

"అలా అనకు బిందూ! ఈ పెదవులో అంతులేని మాధుర్యం ఉంది. అనిర్వచనీయమైన ఆనందం ఉంది!"

"సెక్సువల్ అట్రాక్షన్" కథ ఆధారంగా

> "సరిగ్గా ఆ క్షణంలోనే తలుపు ధభ్మని తెరుచుకుంది. ఎదురుగా మేఘన! పాముల్లా పెన వేసుకున్న రెండు నగ్నదేహాలు!
>
> ప్రేమ మేఘనతో, సరసాలు, శృంగారాలు ఆమె తల్లితో! తల్లీ కూతుళ్ళ మధ్యన నలిగిన ప్రతాప్ భవిష్యత్తు ఎవరి చేతిలో వుంది. అతడికి కావలసింది తల్లా? ఇద్దరి మధ్యన ఇరుక్కుపోయిన అతగాడి అంతం ఎక్కడ?"

అంటూ సుదీర్ఘంగా ఆమె పెదవులను నా పెదవులతో కప్పేశాను. ఆ దగ్గరి తనంతో హిమబిందు ఎదపొంగులు నా ఎదకు గుచ్చుకుని నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

"ప్రతాఫ్! వదులు! ఏమిటింత ఆవేశం? కనీసం తలుపుకి గడియ కూడా వేయలేదు. బేబీ వస్తే ఏమవుతుందో ఊహించు?" హిమబిందు ప్రతాప్‌ని వదిలించుకోవడానికి ప్రయత్నించింది.

"ఉహూ. ఏమీ కాదు. ఈ సమయంలో బేబి ఎందుకు వస్తుంది. కాలేజీకి వెళ్ళింది కదా?" అంటూ నేను హిమబిందును ఆవేశంగా హత్తుకుని, ఆమెలోకి, లోలోపలికి వెళ్ళిపోవాలన్న తాపత్రయంతో వెదుకులాట ప్రారంభించాను. హిమబిందు గొణుగుతూనే వుంది. అయినా నా ప్రయత్నం కొనసాగుతూనే వుంది. మరో క్షణంలో నాలో ఆవేశపు లావా పొంగి పొర్లేదే!

సరిగ్గా ఆ క్షణంలోనే ధభ్మని తలుపు తెరుచుకుంది. ఎదురుగా మేఘన! హిమబిందు కూతురు! పెనవేసుకున్న రెండు నగ్న దేహాల దృశ్యం చూసి కెవ్వుమని అరచి గిరుక్కున వెనక్కి తిరిగి పరుగెత్తింది.

మరు క్షణంలో నాలో ఆవేశం లేదు. శరీరం హిమంలా చల్లబడి పోయింది.

హిమబిందు దయ్యాన్ని చూసిన దానిలా భయంతో వణికిపోతోంది. అయిదు నిముషాల దాక నా మనసు మొద్దుబారి పోయింది. స్తబ్దుగా ఉండిపోయాను.

మెల్లిగా మనసు మామూలు స్థితికి వచ్చేస్తోంది. మేఘనతో ఈ విషయం ఎలా డీల్ చేయాలో ఆలోచించాను. ఓ అయిడియా వచ్చింది.

లేచి బట్టలు వేసుకుంటూ హిమబిందుకు ధైర్యం చెప్పి అంతా సెటిల్ చేస్తానన్నాను.

"నాకు మాత్రం భయంగా వుంది ప్రతాప్! ఏ ముఖం పెట్టుకుని బేబి ముందు నిలబడగలను?" అంది ఏడుస్తూ.

"చూడు బిందూ. ఇప్పుడు నీవు ఏడిస్తే గతించిన క్షణాలు మాయం అయిపోయి మేఘనకు మన విషయం మరుపు రాదు కదా? నేను అంతా సెటిల్ చేస్తాను కదా! ఊర్కో!" అంటూ అమెనయింటి గదిలోంచి బయటికి నడిచాను మేఘనను కలవడానికి.

* * * * *

ఆ రోజు మురళీకృష్ణ బర్త్‌డే! అటెండ్ కాకుంటే నో ఫ్రెండ్‌షిప్ అంటూ అల్టిమేటం ఇచ్చే సరికి తప్పకుండా వెళ్ళాల్సి వచ్చింది. పైగా వాడు నా క్లాస్‌మేట్! బెస్ట్ ఫ్రెండ్.

సంధ్య చీకట్లు ముసురుకొంటున్న వేళ మురలీ కృష్ణ వాళ్ళ ఇల్లు ఎలెక్ట్రిక్ దీపాలు ఇంటినీ, ఇంటి ముందు లాన్‌ని శోభాయమానం చేస్తున్నాయి.

అప్పటికే చాలా మంది పోగయ్యారు. జల్లుజల్లుగా నవ్వులతో, జోకులతో, ఆడపిల్లల అందాలతో లాన్ అంతా నిండిపోతో సమయం గడుస్తున్నకొద్దీ.

నా రాకను గమనించిన మురళి గబగబా పరుగెత్తుకొచ్చి తనతో లాక్కెళుతూ చాలా మందికి నన్ను పరిచయం చేశాడు. ఏ క్షణంలో పరిచయం చేశాడో గానీ మేఘన పార్టీ అయ్యేంత వరకు నన్ను వదిలి పెట్టనే లేదు. గల గలా మాట్లాడడం, నవ్వించే జోకులు వేయడం, ఒద్దిగ్గా ఉండడం మేఘనలో ఉన్న ప్రత్యేకతలు ముచ్చటేసింది నాకు మేఘన ప్రవర్తన.

పార్టీ అయిపోయేసరికి రాత్రి పది గంటలు దాటింది. మురళి దగ్గర సెలవు తీసికొని బయల్దేరబోతూంటే వచ్చింది మేఘన. ఆమెతో పాటు మరో అమ్మాయి కూడా వుంది.

"మీరు బయల్దేరుతున్నారా?" అడిగింది..

"ఏం? ఏదైనా పని ఉందా?" చిన్నగా నవ్వాను.

"మేమూ బయల్దేరుతున్నాం. మీరు ఎటు?" అంది..

"మీరెటు వెళ్ళాలో చెప్పండి. మిమ్మల్ని దిగబెట్టి నేను వెళతాను."

నా మాటలకి పెద్దగా నవ్వేసింది మేఘన. ఆమె నవ్వులు మల్లెలు విరబూసినట్లు, వెన్నెల నవ్వినట్లుంది.

"ఆఫ్‌కోర్స్ నాకు భయం కాదనుకోండి. మా మిక్కీకి భయం!" ఓ క్షణం ఆగి,

"మా మిక్కీని మీకు పరిచయం చేయలేదు కదూ. ఇది నా బెస్ట్ ఫ్రెండ్ మాళవిక!" అంటూ పరిచయం చేసింది.

దారిలోనే మాళవికను ఆమె ఇంట్లో దింపేసి మేఘన ఇంటికి వెళ్ళాం. నడుస్తున్నంత సేపూ ఏదో వాగుతూనే వుంది.

"ఇదే మా ఇల్లు!" అంది ఓ ఇంటి ముందు నిలబడుతూ.

"మరి నేను సెలవు తీసుకోనా?"

"అంత తొందరా? కాస్త ఇంట్లోకి వచ్చి టీ తాగి వెళుదురు గానీ!" అంది మేఘన.

ఆడపిల్ల అడిగితే కాదనే ధైర్యం లేదు నాకు.

తలుపు తీసిన వ్యక్తిని చూసి ఒక్క క్షణం ఆశ్చర్యపడకుండా ఉండలేక పోయాను.

"మా మమ్మీ!" అంటూ పరిచయం చేసింది.

మేఘనకు అక్కలా వుంది. చిన్న వయసు. నమ్మలేక పోయాను.

"ఇలా కూర్చోండి" అంటూ సోఫా చూపిస్తే అందులో కూలబడిపోయాను.

మనస్సంతా హిమబిందు నిండిపోయింది. అందమైన ఆమె మొహమే నా కళ్ళముందు నిలుచుంది.

అయిదు నిముషాల తర్వాత,

"కాఫీ" అంటూ వచ్చింది మేఘన.

"పరధ్యానంగా ఉన్నట్లున్నారు. ఇబ్బందిగా వుందా మా ఇంటికి రావడం?"


"అబ్బే! ఇబ్బందేమీ లేదు. చాలా ఆనందంగా వుంది" అన్నాను నవ్వుతూ.

అంతలో హిమబిందు కూడా వచ్చింది.

అవీ ఇవీ మాట్లాడి లేచేసరికి పదకొండున్నర అయింది. బయటి గేటు దాకా వచ్చిన మేఘన అంది.

"రేపు ఉదయం మీరు కాలేజీకి వెళుతూ ఇదే దారిలో రండి. ఇద్దరం కలిసి వెళదాం?"

'అలాగే' అంటూ తలూపాను.



అందమైన అమ్మాయి తనకు తానే ఆహ్వానిస్తే ఏ మొగాడు రాకుండా వుండగలడు?

ఆ రాత్రి నాకు నిద్ర లేదంటే నమ్మండి. హిమబిందు, మేఘన ఇద్దరూ పోటీలు పడి నా నిద్రను పాడు చేశారు. ఎవరికి వాళ్ళే అందంలో పోటీ! ఆ ఇద్దర్నీ పక్కపక్కనే చూస్తే తెలియని వాళ్ళు అక్కా చెల్లెళ్ళు అనుకుంటారే తప్ప తల్లీ కూతుళ్ళని ఎట్టి పరిస్థితుల్లోనూ ఊహించరు.

* * * * *

సరిగ్గా తొమ్మిది గంటలయ్యే సరికి మేఘన ఇంటి తలుపు తట్టాను. నిముషం తర్వాత హిమబిందు తలుపు తీసింది.

"ఓహ్! ప్రతాప్! రండి!" అంటూ ఆహ్వానించింది. సోఫా చూపించి అంది,

"మేఘన స్నానం చేస్తూ వుంది. మీరు వస్తారని చెప్పింది. కూర్చోండి. కాఫీ పట్టుకొస్తాను!" నా జవాబు కోసం ఎదురు చూడకుండానే వెనుదిరిగింది.

సాక్షాత్తూ సౌందర్య దేవత నడుస్తున్నట్లుగా వుంది. అడుగులకి లయబద్ధంగా కదుల్తున్న పిరుదులు. ఆ పిరుదులపైన నాట్యమాడుతున్న జడ! ఆపైన సన్నగా కదుల్తున్న నడుము! చూస్తుంటే నా మతి నిజంగానే చలించి పోయింది.

కాఫీ పట్టుకొచ్చి, తానూ ఎదురుగా కూర్చుంది సిప్ చేస్తూ.

ఎంత అందంగా వుంది ఈమె! ఈమెను సృష్టించిన బ్రహ్మదేవుడికి ఎంత తీరిక దొరికిందో ఇంత అందాన్ని ఈమెలో నింపడానికి!

హాఫ్ జీన్స్, వైట్ షర్ట్‌లో హిమబిందు టీనేజి అమ్మాయిలా కనిపిస్తోంది నా కళ్ళకి. మేఘనకు తల్లిలా మాత్రం నా మనసు ఒప్పుకోవడం లేదు.

ఆమె కూర్చున్న తీరు నన్ను పిచ్చివాణ్ణి చేస్తోంది. మోకాళ్ళ నుండి తెల్లటి నునుపైన తొడలు, తొంగి చూస్తూ నన్ను కవ్విస్తున్నాయి. నా కళ్ళు ఎక్స్‌రేల్లా ఇంకా లోపలికి చూడాలని, ఉబలాటపడుతున్నాయి.

కప్పు అందుకుంటూ వంగినపుడు కనిపించాయి వక్షోజాలు. దోర మాగిన బంగినపల్లి మామిడి పళ్ళే అవి! ముప్పావు భాగం ముందుకొచ్చేసి నన్ను నిరుత్తరుణ్ణి చేశాయి. చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళి పోయింది హిమబిందు.

"హాయ్ ప్రతాప్!" మేడ మెట్లు గబగబా దిగేసి వచ్చింది మేఘన! అతిలోక సుందరి! స్వప్న విహారిణి!

తడబడుతూ కదిలాను నేను.

"సారి ఫర్ ది లేట్!" అంటూ వచ్చి నా ప్రక్కనే... దాదాపు తగుల్తూ కూర్చుంది. వంటి నుండి వచ్చే పరిమళం అప్పుడే నాలో అణగారుతున్న ఆలోచనలకి ఊపిరిపోసింది.

"ఇట్స్ ఆల్ రైట్!"

"వెళ్దామా మరి?"

ఆ రోజు కాలేజీకి ఎగనామం పెట్టి ఇద్దరం సినిమాకి, ఇందిరా పార్కుకి అంకితమయ్యాం.

ఆ రోజు ఒక మధుర మైన రోజు. నిజంగా మేఘన అద్భుతమైన అమ్మాయి. కాలాన్ని మరిపింపజేసే మయూరి. అప్పుడప్పుడు మాత్రం హిమబిందు జ్ఞాపకం మనసులోకి తొంగిచూసి గాయపెడుతూనే వుంది.

* * * * *

ఓ రోజు హడావిడిగా వచ్చి "రేపు తప్పకుండా ఇంటికి రావాలి. ఫంక్షన్ వుంది. మమ్మీ ప్రత్యేకంగా మీకు చెప్పమంది" అనేసి వెళ్ళిపోయింది. అంతే! మనసు ఊహాలోకాల్లో... శరీరం బెడ్డు మీద! కంటిమీదికి కునుకు గానీ, కడుపులోకి తిండిగానీ రాలేదు. పోలేదు.

మర్నాడు రెండుకల్లా హిమబిందు ఇంట్లో ఉన్నాను. అప్పటికే అరడజను మంది అతిథులు ఉన్నారు. అందరూ తెలియని వాళ్ళే! మధ్య మధ్యన మేఘన వస్తూ పోతూ వుంది. అయిన మనసంతా హిమబిందు చుట్టే తిరుగుతోంది. అప్రయత్నంగా లేచి వంటి ఇంటిలోకి నడిచాను. వంటవాడితో వంటల గురించి మాట్లాడుతున్నట్లుంది. నన్ను చూడగానే భీతహారిణిలా మారిపోయింది.

"అరే! మీరు వచ్చేశారా?" అంటూ ఎదురుగా వచ్చింది. అమాంతం వాటేసుకోవాలన్న కోరికను బలంగా మనసులోనే తొక్కిపెట్టి పలకరింపుగా నవ్వాను.

"రండి!" అంటూ నడిచింది. ఆమె వెనకాలే నేను. మేడపైన గదిలోకి వెళ్ళాక ఇక ఆగలేక పోయాను. ఆమె ముఖాన్ని రెండు చేతుల్తో పట్టుకొని పెదవులు అందుకొన్నాను. సుదీర్ఘమైన ముద్దు! మొదట గింజుకున్నా రామరాను మారిపోయింది. మా ఇద్దరి ప్రేమకు అది తొలి మజిలే! అక్కడి నుండే మా సంబంధం దృఢంగా మారుతూ వచ్చింది. ఆరు నెలల్లో మేము 'ప్రేమికుల్లా కా! ఆలూమగలుగా అయిపోయాం. మేఘన ఈ మధ్య దూరదూరంగా ఉంటోంది. ఎందుకో అర్థం కాలేదు.

* * * * *

"ఈ విషయం నీకెలా చెప్పాలో తెలియడం లేదు" గొంతుకతో అన్నాను.

గిరుక్కున నావైపు తిరిగింది మేఘన.

"నీకు తెలియదు, అర్థం కాదు ప్రతాప్! నీవు మ ఇంటికి వచ్చిన మొదటి రోజునే మమ్మీని నీవు చూసి చూపులు నాకు అర్థమయ్యాయి. నేను కట్ చేస్తే నీవు మ ఇంటికి రావని, మమ్మీ బాధపడుతుందని నీతో కలి తిరిగాను" అని ఓ క్షణం ఆగింది.

మీ ఇద్దర్నీ నగ్నంగా నేను అనుకోని పరిస్థితు చూడవలసి వచ్చింది. నిజానికి మమ్మీ నీ విషయ ఎక్స్‌ప్లెయిన్ చేద్దామని వచ్చాను. ఇకనుండీ నేను మీక అడ్డుగోడను కాను. కాని నాకో ప్రామిస్ చేయి. మమ్మీని నీవ పెళ్ళి చేసుకో! లేదా మాకు, మా ఇంటికి దూరంగా వెళ్ళిపో!" అంటూ చేయి చాచింది. ఒక నిముషం ఆలోచించి మేఘన చేతిలో నా చేయి వేశాను. ఆ క్షణంలో నా కళ్ళ ముందు మేఘన కాదు హిమబిందు కనబడింది. హృదయం లోంచి ఓ పెద్ద బరువు దిగిపోయినట్లు ఫీలయ్యాను.

## పోలిక

"ఈ రోజు అలా దిగులుగా ఉన్నావు ఎందుకు?" దేవనాథం అడిగాడు.

"మా ఆవిడ ఈ మధ్య పుట్టింటికి వెళ్ళొచ్చింది" ప్రేమనాథం చెప్పాడు.

దానికీ నీ దిగులుకీ ఏమిటి సంబంధం?" దేవనాథం అడిగాడు.

"నిన్న మా ప్రక్కింటికి బారసాలకి మా ఆవిడ వెళ్ళి వచ్చింది, పిల్లాడి పోలికలు అచ్చు గుద్దినట్లున్నాయి! ఏమిటే, సంగతి? అని రాత్రంతా వేధించి వది లింది" కడు దీనంగా చెప్పాడు ప్రేమనాథం.

— యు. చిట్టిబాబు

